# బైబిల్ సమీక్ష, మొదటి భాగం - దేవుని వాక్యమైన 66 గ్రంథాల సమీక్ష

పిల్లలకు బోధించేవారు B3b పాఠం అధ్యయనం చేయాలి

**1. బైబిల్ లోని అన్ని భాగాలను పరిశీలించి వివేకంతో దానిని అన్వయించుకోవాలి :**

**ప్రార్థన :** ఆత్మదేవా నీ వాక్యంలోని వివిధ భాగాలను బాగా అర్థం చేసుకోవడానికి సహాయంచేయి. అప్పుడే నీ మంద దానిని సరిగ్గా అన్వయించుకొనేలా నేను సహాయపడగలను.

## A. బైబిల్‌ను గూర్చిన వాస్తవాలు :

- బైబిల్ గ్రంథం రెండు ముఖ్య భాగాలుగా ఉన్న సందేశం. మొదటి భాగం పాతనిబంధన. దానిలో 39 గ్రంథాలున్నాయి. అవి హెబ్రీ మరియు అరామిక్ భాషలలో వ్రాయబడ్డాయి. ప్రాచీన సిరియా భాష హెబ్రీ భాషవలెనే ఉంటుంది. రెండవ భాగమైన క్రొత్త నిబంధనలో గ్రీకులో వ్రాయబడిన 27 గ్రంథాలున్నాయి.



- పాత నిబంధన ఇశ్రాయేలీయులను యేసు రాకడకు సిద్ధపర్చింది. వారికి ప్రాథమికమైన అధ్యాత్మిక విషయాలను బోధించి, తమ స్వంత ప్రయత్నంతో పరిశుద్ధ ధర్మశాస్త్రానికి లోబడడం వారికి సాధ్యంకాదని తెలియజేసింది.
- క్రొత్త నిబంధన యేసు ప్రభువు జీవితాన్ని ఆయన చేసిన పనులను మరియు ఆయన మొదటి శిష్యుల పనులను గ్రంథస్థం చేసింది.

## B. పాత మరియు క్రొత్త నిబంధనలోని సాహిత్య రూపాలు.

### పాత నిబంధన

- **ఒడంబడికకు ఆధారం :** సృష్టి ప్రారంభం. మూలపురుషుల లేదా పితరుల చరిత్ర, దేవుని సనాతన ధర్మశాస్త్రం మోషే వ్రాసిన ఐదు గ్రంథాలు: ఆదికాండం నుండి ద్వితీయోపదేశకాండం వరకు.
- **చారిత్రాత్మక గ్రంథాలు :** ప్రాచీన ఇశ్రాయేలు దేశపు జాతీయ కథలు, 12 పుస్తకాలు. యెహోషువా నుండి ఎస్తేరు వరకు.
- **భక్తిరసభరిత మరియు ఉపదేశాత్మక గ్రంథాలు :** హెబ్రీ పద్యరచనలు యోబు నుండి పరమగీతముల వరకు
- **ప్రవచనాత్మక గ్రంథాలు :** పాత నిబంధన ప్రవక్తల సాహిత్యం 17 గ్రంథాలు, యెషయా నుండి మలాకీ వరకు దేవుడు మోషేతో ఏం మాట్లాడాడో సంఖ్యాకాండం 12:6-8లో చూడండి.

  దేవుడు మోషేను ఇతర ప్రవక్తలతో ఎలా పోల్చాడో ద్వితియోపదేశకాండం 34:10 లో చూడండి.

దేవుడు మోషేను యేసుతో ఎలా పోల్చాడో యోహాను 1:17 లో చూడండి. పాత నిబంధన ప్రవక్తలలో మోషే అతి గొప్పవాడు. ఇతర ప్రవక్తలంతా మోషే ధర్మశాస్త్రాన్ని వివరించారు మరియు అన్వయించారు.

### క్రొత్త నిబంధన

- **ఒడంబడికకు ఆధారం :** యేసు చేసిన కార్యాలు మరియు ఆయన బోధనలు - 4 పుస్తకాలు, మత్తయి నుండి యోహాను వరకు.
- **చారిత్రాత్మక గ్రంథాలు :** అపొస్తలుల కార్యములు - ఒక పుస్తకం - అపొస్తలుల కార్యములు.

- **భక్తిరసభరిత మరియు ఉపదేశాత్మక గ్రంథాలు :** క్రొత్త సంఘాలకు మరియు సంఘ నాయకులకు ఉత్తరాలు - రోమీయులకు వ్రాయబడిన పత్రిక నుండి యూదా రాసిన పత్రిక వరకు.
- **ప్రవచనాత్మక గ్రంథాలు :** అపొస్తలుడైన యోహాను చూసిన దర్శనాలు, ఒక పుస్తకం : ప్రకటన గ్రంథం.

## C. ఐదు వాక్య సంబంధమైన ఒడంబడికలు దేవుడు తన ప్రజలతో ప్రవర్తించిన విధానాన్ని నియంత్రించాయి :

**1. స్వయంచట్టం నిభంధన - మనసాక్షి ద్వారా చేయబడేది :** ఆదాముతో చేయబడింది. ఆదాము నుండి అబ్రాహాము వరకు అదే నిబంధన కొనసాగింది. ఆదికాండము 1-12.

**ప్రారంభం :** మంచి చెడుల తెలివినిచ్చు వృక్షఫలాన్ని తిన్నట్లయితే మరణిస్తావని దేవుడు మొదటి మానవునికి చెప్పాడు. అయితే సాతాను అసత్య మతాలు బోధించే అబద్ధాన్ని చెప్పాడు. "నీవు మరణించవు, పైగా దేవునివలె మారిపోతావు" అని అన్నాడు. ఆదికాండము 2:16-17 మరియు 3:5.

**ఫలితం :** ఆదాము అవిధేయుడైన తర్వాత మానవులకు మంచేదో చెడేదో తెలిసిపోయింది. ప్రతి కాలంలో అంటే పాతనిబంధన కాలంలోనూ మరియు క్రొత్త నిబంధన కాలంలోనూ మానవ ప్రయత్నాల ద్వారా పరిపూర్ణత సాధించమని సాతాను మనుషులను శోధిస్తాడు. తర్వాత మనిషి చనిపోయి, తీర్పుకులోనై నశించిపోవాలని వాని ఉద్దేశ్యం. రక్తం చిందించి బలియైన అమాయకపు హేబేలువలె తనను నమ్మేవారిని దేవుడు ఎప్పుడూ రక్షిస్తాడు. మహాజలప్రళయం తర్వాత నరహంతకులకు మరణశిక్ష విధించాలన్న ఆంక్షను దేవుడు మానవ ప్రభుత్వాలకు జారీచేశాడు. ఆదికాండము 9:6.

ఆదాము అవిధేయుడైతే ఏం జరుగుతుందని దేవుడు చెప్పాడో తెలుసుకోవడానికి ఆదికాండం 2:16-17 చూడండి.

**2. కృపా నిబంధన - విశ్వాసం ద్వారా చేయబడేది :** అబ్రాహాముతో చేయబడింది ఆదికాండం 12 బైబిల్ అంతటా కన్పిస్తుంది.

**ప్రారంభం :** అబ్రాహాము దేవుని వాగ్దానాన్ని నమ్మాడు. దేవుడతని విశ్వాసాన్ని నీతిగా ఎంచాడు. ఆది.కా. 12:1-3,15:1-6.

**ఫలితాలు :** అబ్రాహాము సంతానం ద్వారా అంటే యేసు ద్వారా దేవుడు అన్ని దేశాలలోని అన్ని జనాంగాలను ఆశీర్వదిస్తాడు.

- బైబిల్‌లో చివరి వరకు జరిగేదంతా ఈ వాగ్ధానం యొక్క నెరవేర్పే పాత మరియు కొత్త నిబంధనలు రెండు కూడా దేవుడు అబ్రాహాముతో చేసిన ఒడంబడిక మీదనే ఆధారపడి ఉన్నాయి.
- పాత మరియు కొత్త నిబంధనలలో దేవుడు తనయందు విశ్వాసముంచిన వారిని రూపాంతరపరిచే తన కృప ద్వారా రక్షించాడు.

**3. పాత నిబంధన ధర్మశాస్త్రము ద్వారా రాజ్యమేలుతుంది :** నిర్గమకాండం 20వ అధ్యాయం నుండి పాతనిబంధన చివరి వరకు.

**ప్రారంభం :** దేవుడు ఇశ్రాయేలు జనాంగానికి మోషే ద్వారా సీనాయి పర్వతము మీద పాత నిబంధన ధర్మశాస్త్రాన్ని ఇచ్చాడు.

**ఫలితాలు :** యేసు తప్ప మరెవరూ ధర్మశాస్త్రానికి లోబడలేదు. పాపము మరణాన్ని తెచ్చింది. నిత్యజీవాన్ని కాదు. మోషే ధర్మశాస్త్రం కేవలం ఇహ లోకపరమైన తాత్కాలిక ప్రతి ఫలాలనే వాగ్దానం చేసింది. పాపక్షమాపణ పొందవల్సిన అవసరతను అది మనుషులకు తెలియజేస్తుంది.

- దేవుడు ఇశ్రాయేలు బానిసలను ఐగుప్తు నుండి అద్భుతమైన విధానంలో బయటకు నడిపించడం ద్వారా దేవుని చేత విమోచించబడిన ఒక క్రొత్త రాజ్యము ఏర్పడింది.

- దేవునిచేత విడుదల పొందిన ఒక క్రొత్త జనాగంగం అరణ్యంలో అటుఇటు తిరుగుతున్నప్పుడు సరియైన ప్రభుత్వం ఏర్పడడానికి ఒక చట్టం లేదా ధర్మశాస్త్రం అవసరమయ్యింది. నిర్గమకాండం 18–20 అధ్యాయాలు.

**4. మెస్సయ్యా వస్తాడన్న నిబంధన : దావీదుతో చేయబడింది. 2 సమూయేలు 7:8–17.**

**ప్రారంభం :** అతని సంతానం లేదా వారసులలో నుండి ఒకరు ఎన్నటెన్నటికీ న్యాయంతో పరిపాలిస్తారని దేవుడు రాజైన దావీదుకు వాగ్దానం చేశాడు. మెస్సయ్యా అనే పదానికి దేవుని పరిశుద్ధాత్మచేత అభిషేకించబడిన వాడని అర్థం.

**ఫలితాలు :** అభిషిక్తుడైన మరియు దావీదు వారసుడైన యేసు పాత మరియు క్రొత్త నిబంధనలోని అన్ని ఒడంబడికలను పరిపూర్ణంగా నెరవేర్చాడు. బైబిల్‌లో యేసు మరియు దావీదుల పేర్లు అందరికన్నా అధికంగా పేర్కొనబడ్డాయి.

ఎవరి సింహాసనము ద్వారా దేవుడు తన శాశ్వత రాజ్యాన్ని స్థాపించాలనుకొంటున్నాడో యెషయా 9:6–7లో చూడండి. (దేవుడు ఈ విషయాన్ని దావీదు తర్వాత ఎన్నో వందల సంవత్సరాల తర్వాత, క్రీస్తుకు ఎన్నో వందల సంవత్సరాల ముందు యెషయా ద్వారా తెలియజేసాడు)

యేసు, దేవుని వద్ద నుండి వచ్చిన ఒక ప్రత్యేకమైన వ్యక్తి అని ఋజువుచేయగల ఏ విషయాన్ని యేసు శిష్యులు చూశారో **మత్తయి 3:16–17**లో చూడండి.

**5. క్రొత్త నిబంధన :** ఒక పరిపూర్ణమైన నిత్యరాజ్యం, విశ్వాసులందరితో చేయబడింది. క్రొత్త నిబంధనలోని అన్ని గ్రంథాలలో ఉంది.

**ప్రారంభం :** యేసు ప్రభురాత్రి భోజనాన్ని ప్రారంభించినప్పుడు క్రొత్త నిబంధనను ప్రకటించాడు. యేసు తాను మరణించి, మరణం నుండి పునరుత్థానుడై, తండ్రి వద్దకు ఆరోహణుడై, మనలో నివసించడానికి పరిశుద్ధాత్మన్ని పంపించడం ద్వారా ఆ నిబంధనను స్థిరపర్చాడు.

**ఫలితాలు :** పశ్చాత్తాపపడి క్రీస్తునందు విశ్వాసముంచే ప్రతి ఒక్కరు దేవుని నిత్యరాజ్యంలోకి తిరిగి జన్మించిన వారు. విశ్వాసులందరు క్రీస్తు యొక్క సార్వత్రిక మహిమ శరీరంలో భాగమైపోతారు. క్రీస్తు చిందించిన రక్తం ద్వారా వారు పాపక్షమాపణ నొందుతారు. ఆయన పునరుత్థానంలో పాలుపుచ్చుకోవడం ద్వారా వారు నూతనమైన పరిశుద్ధమైన శాశ్వత జీవాన్ని పొందుతారు.

క్రొత్త నిబంధన ద్వారా దేవుని ప్రజలు ఏ విధంగా నడిపించబడతారో **యిర్మియా 31:31–34లో చూడండి.**

దేవుడు తన వాక్యాన్ని వ్రాయడానికి మనుషులను మరియు సంఘటనలను ఏ విధంగా వాడుకొన్నాడో **యిర్మియా 36లో చూడండి.**

**2. మీ జతపనివారితో కలిసి వారమంతటికి కొరకు కార్యక్రమాలను రూపొందించుకొండి :**

- ఇంకా ప్రతి దినం దేవుని వాక్యాన్ని చదివే అలవాటులేని విశ్వాసులను దర్శించి వారి కుటుంబాలతో కలిసి ప్రార్థించండి. వారు ప్రతి దినం కుటుంబంగా దేవుని వాక్యాన్ని ధ్యానించి కుటుంబ ప్రార్థన చేయడానికి సహాయపడండి.
- ఒకవేళ బైబిల్ ఇంకా తమ భాషలో తర్జుమా చేయబడని వారుంటే లేదా చదువురాక వాక్యాన్ని చదవలేని వారుంటే వారిని దర్శించి వారికి బైబిల్ కథలు నేర్పించండి. వారు వాటిని వారి కుటుంబ సభ్యులకు, స్నేహితులకు నేర్పించగలుగుతారు.

**3. రాబోయే ఆరాధన సమయం కొరకు మీ జతపనివారతో కలిసి కార్యక్రమాన్ని రూపొందించుకోండి.**

యిర్మియా 36లోని చిత్ర లేఖనాలను గూర్చిన కథను చెప్పండి లేదా నాటికగా ప్రదర్శించండి.

ఐదు ఒడంబడికలను, వాటి ప్రారంభాన్ని ఫలితాలను మరియు ప్రధాన ఉద్దేశ్యాలను వివరించండి.

వారు సిద్ధం చేసుకున్న కవితలను, నాటికలను మరియు ప్రశ్నలను ప్రదర్శించమని పిల్లలను కోరండి.

**ప్రభురాత్రి భోజనం** పరిచయం చేయడానికి ఆదాము హవ్వల నుండి మొదలుకొని బైబిల్ అంతటిలో దేవుడు పాపాన్ని పరిహరించడానికి ఏ విదంగా నిర్ధోష రక్తం చిందించబడాలని కోరాడో వివరించండి. మనం ప్రభురాత్రి బోజనంలో క్రీస్తు శరీరం మరియు రక్తంలో పాలుపంచుకోవడం ద్వారా ఈ ప్రాథమిక సత్యాన్ని పునరుద్ఘాటిస్తాము. 1 కొరింథి 10:16.

**ముందుగా రూపొందించుకున్న కార్యక్రమాన్ని ప్రకటించండి.** ఇద్దరు ముగ్గురుగా కూడి ప్రార్థించండి.

**2 తిమోతి 2:15ను కంఠస్థం చేయండి.**

దేవుని వాక్యాన్ని సరిగ్గా ఉపయోగించుకోవడమెలాగో ఈ వచనం తెల్పుతుంది.

Copyright © 2003 by Paul-Timothy. May be freely copied. Download from www.Paul-Timothy.net